క్లుప్తంగా

కళ్లద్దాలు అందజేత


విద్యార్థులతో ఉపాధ్యాయులు, నిర్వాహకులు

మంచాల: విద్యార్థుల ఉన్నత విద్య కోసం తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని డాక్టర్ ఎస్.కె.భిక్షపతి అన్నారు. మండల పరిధి తాళ్లపల్లిగూడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ సహకారంతో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపం ఉన్న 12 మందికి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రాందాస్, ప్రధానోపాధ్యాయుడు సూర్య, డాక్టర్ ఎం.ఎస్.రెడ్డి, కో–ఆర్డినేటర్ అశ్వల బాలరాజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మినీ గురుకుల పాఠశాల తనిఖీ

మంచాల: రంగాపూర్ మినీ ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలను ఎంపీడీఓ బాలశంకర్ బుధవారం తనిఖీ చేశారు. భోజనం, తాగు నీటి వసతి, పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. వసతిగృహం పరిసరాలు, మరుగు దొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మరో రెండు తరగతి గదులు మంజూరు అయ్యాయని, స్థల పరిశీలన చేసి నిర్మాణ పనులు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓతో పాటు నాయకులు కోటి రాథోడ్, మాధవరెడ్డి, మధుసూదనచారి, అజయ్‌బాస్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

బార్ కౌన్సిల్ సభ్యుడికి సత్కారం

ఆమనగల్లు: తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు హన్మంతరెడ్డిని ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో ఉన్న అసోసియేషన్ కార్యాలయాన్ని బుధవారం హన్మంతరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదీలాల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, సభ్యులు రామకృష్ణ, విజయ్‌గౌడ్, శేఖర్, మల్లేశ్, సంతోష్, జగన్‌గౌడ్, మురళీకృష్ణ, సర్దార్‌నాయక్, దేవేందర్, శిరీష, మహేశ్, నరేందర్, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నూతన నియామకం


యాదగిరేందర్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆదిబట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడిగా చిలుక యాదగిరేందర్‌ను నియమించారు. ఈ మేరకు బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరేందర్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మహిపాల్, యాచారం మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మా భూములు కాపాడండి'

కడ్తాల్: నకిలీ పత్రాలు సృష్టించి, తమ భూములను కబ్జా చేసేందుకు కొందరు రియల్ వ్యాపారులు యత్నిస్తున్నారని మండల పరిధి గోవిందాయిపల్లి తండా గిరిజన రైతులు ఆరోపించారు. తమ భూములను కాపాడాలని కోరుతూ.. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ ముంతాజ్, సీఐ గంగాధర్‌కు ఫిర్యాదుపత్రం అందజేశారు.

మానవ జన్మ ఉత్తమమైనది

తలకొండపల్లి: సమస్త కోటి జీవరాశుల్లో మానవ జన్మ ఉత్తమమైనదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధి వెంకటాపూర్‌లో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. భక్తిభావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు, పురోహితులు, పారాయణ పండితులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కందుకూరు: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే సబితారెడ్డి పంపిణీ చేయనున్నామని తహసీల్దార్ గోపాల్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని, లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఉపాధి సరే.. వేతనం ఏది?

- మూణ్నెళ్లుగా అందని డబ్బులు
- ఇబ్బందుల్లో ఉద్యోగులు, కూలీలు


ఆరుట్ల అడవిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

మంచాల: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పేద ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు.. వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయి. పని కల్పించినప్పటికీ.. మూణ్నెళ్లుగా వేతనం చెల్లించపోవడంతో కూలీలు, ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. పస్తులుండాల్సి వస్తుందని కూలీలు వాపోతున్నారు.

మండలంలో 1,220 మంది కూలీలు

మంచాల మండలం పూర్తిగా కరువు ప్రాంతం. గుట్టలతో కూడిన పోడు భూములు ఉన్నాయి. ఇక్కడ పెద్దగా నీటిపారుదల ప్రాజెక్టులు, కాల్వలు లేవు. చిన్నచిన్న కమతాలు, వర్షాధార పంటలు మాత్రమే పండిస్తారు. నూటికి 80 శాతం ప్రజలు 'ఉపాధి' పథకం కింద పనులు చేసుకొని జీవిస్తున్నారు. మండల పరిధి 23 గ్రామాల్లో 1,220 మందికి పైగా కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. వేసవిలో ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు మాత్రమే పని చేయాలి. పని చేసే చోట టెంట్లు ఏర్పాటు చేయాలి. తాగు నీటి వసతి కల్పించాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలి. ప్రస్తుతం ఇవేమీ ఇవ్వడం లేదు. గతంలో కూలీలకు 5 కిలో మీటర్లు దూరం వెళ్లి పని చేస్తే, రవాణా ఖర్చులు, గడ్డపారలు, మట్టి ఎత్తడానికి తట్టలు, తాగు నీటికి అదనంగా రూ.5 చెల్లించే వారు. పని చేసే చోట టెంట్లు ఏర్పాటు చేసేవారు. కానీ నేడు అవేవి లేవు.

చేసేవారికి.. చేయించే వారికి..

గడిచిన మూడు నెలలుగా కూలీలు, ఏపీఓలకు వేతనాలు రావడం లేదు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇవ్వటం లేదు. 1220 మంది కూలీలకు రూ.10 లక్షల 80 వేలకు పైగా, అదే విధంగా 17 మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.2 లక్షలకు పైగా రావాల్సి ఉంది. పనిచేసే వారికి, చేయించే వారికి జీతాలు రాకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితని వాపోతున్నారు. పని చేసే చోట ఫోన్ సిగ్నల్ లేక, సర్వర్ మొరాయింపుతో కొన్ని సార్లు హాజరు కావడం లేదని కూలీలు పేర్కొంటున్నారు.

పని చేసి పస్తులు..


కూలీలతో మాట్లాడుతున్న అంజయ్య

యాచారం: కూలీ డబ్బులు అందక ఉపాధి కూలీలు పస్తులు ఉంటున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య ఆవేదన వ్యక్తంచేశారు. మండల పరిధి తమ్మలోనిగూడ గ్రామంలో బుధవారం ఆయన ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడగా.. కూలీ డబ్బులు రావడం లేదని, పని చేసి పస్తులుండాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం అంజయ్య మాట్లాడుతూ.. ఐదు వారాలుగా కూలీలకు డబ్బులు రావడం లేదని తెలిపారు. వేతనాలు బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు మెసేజ్‌లు వస్తున్నాయని, కానీ బ్యాంకుల్లో డబ్బులు ఉండడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వారం, వారం డబ్బులు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫలితం లేదు



మండుతున్న ఎండలతో ఫాంపాడ్స్ గోతులు తీయడం ఇబ్బందిగా ఉంది. ప్రస్తుతం ల్యాండ్ లేవలింగ్, కందకాలు తీయడం వంటి పనులు చేయించాలి. ఐదు కిలో మీటర్ల దూరం అడవిలోకి వచ్చి పనులు చేస్తున్నాం. కాని పనికి తగిన ఫలితం రావడం లేదు.

–చెరుకు మంజుల, కూలీ, ఆరుట్ల

రైతులకు మేలు జరిగేలా..



ఉపాధిహామీ పథకం కింద రైతులకు ఉపయోగపడే పనులు చేయించాలి. దీంతో కూలీలతో పాటు రైతులకు మేలు జరుగుతుంది. మట్టి రోడ్డు నిర్మాణం వంటి పనులు చేయించాలి. అడవుల్లో పనులు చేయించడం ప్రయోజనం ఉండదు. అక్కడ పనిచేయడం కష్టంగా ఉంది.

– చిందం మల్లేశ్, కూలీ, ఆరుట్ల

డబ్బులు వస్తాయి



ఉపాధిహామి పథకం కింద పని చేసిన కూలీలకు రికార్డు ప్రకారం కూలీ డబ్బులు వస్తాయి. కొంత ఆలస్యం అవుతున్నది వాస్తవమే. ఎవరూ ఇబ్బంది పడొద్దు. కొలతల ప్రకారం పని చేస్తే దినసరి కూలి పడుతుంది.

–కె.వీరాంజనేయులు, ఏపీఓ, మంచాల

ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

- పౌష్టికాహారంపై మహిళలకు అవగాహన కల్పించాలి
- పోషణ పక్షం కార్యక్రమంలో కమిషనర్ రవీంద్రసాగర్


ఇబ్రహీంపట్నం: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం: ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా పని చేయాలని మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ సూచించారు. ఇబ్రహీంపట్నం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో స్థానిక వైష్ణవి గార్డెన్‌లో పోషణ పక్ష కార్యక్రమాన్ని సీడీపీఓ వినీతాదేవి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం, దేశం బాగుపడుతుందని తెలిపారు. ఆరోగ్యంపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు పౌష్టికాహారంపై మహిళలకు అవగాహన కల్పించాలని చెప్పారు.

ఆనందంగా ఉండాలి

వైద్యురాలు సరిత మాట్లాడుతూ.. గర్భం దాల్చిన మొదలు సరైన పౌష్టికాహారంతో పాటు ఆనందంగా ఉండాలని సూచించారు. ఆహారంతో పాటు ఐరెన్, కాల్షియం టాబ్లెట్లను తీసుకోవాలని, కొద్దిసేపు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. సీడీపీఓ వినీతాదేవి మాట్లాడుతూ.. గర్భిణులు, చిన్నారులు, బాలింతలు, కిషోర బాలికలు, మహిళల్లో రక్తహీనతను అధిగమించే ఉద్దేశంతో ప్రభుత్వం.. పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహిస్తూ, మహిళలను చైతన్యపరుస్తుందని తెలిపారు. రెండేళ్ల పిల్లలకు శరీర ఎదుగుదలతో పాటు బ్రెయిన్ డెవలప్‌మెంట్ ఎక్కువగా ఉంటుందని, వారికి పోషకాలతో పాటు అభివృద్ధి కావాల్సిన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు తయారు చేసిన పౌష్టికాహార మేళా, గర్భిణులకు సీమంతాలు, అన్నప్రాసన, ఆరోగ్యంపై ప్రతిజ్ఞ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాల అంగన్‌వాడీ టీచర్లతో పాటు గ్రామీణాభివృద్ధి శాఖ ఏపీఎం రవీందర్, సూపర్‌వైజర్లు తులసి, పల్లవి, విద్యుల్లత, అరుణ, కల్పన, సరళ, శ్రీనివాస్, తిరుమలయ్యలు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఆమనగల్లు: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు అందించాలని, ఆ తరువాతే అనుబంధ ఆహారం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రచనాసింగ్, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, సువర్ణ, వైద్య సిబ్బంది అలీమ్, మారతమ్మ, మైన పాల్గొన్నారు.


ఆమనగల్లు: అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ రాధిక

భూ పరిహారం పెంచండి

- హైటెన్షన్ లైన్ బాధిత రైతుల డిమాండ్
- ఎమ్మెల్యే కసిరెడ్డి వినతిపత్రం అందజేత


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కడ్తాల్: బీదర్ నుంచి మహేశ్వరం పవర్ స్టేషన్ వరకు నిర్మిస్తున్న 765 కేవీ హైటెన్షన్ లైన్‌కు సంబంధించి భూ విలువ ఆధారంగా పరిహారం పెంచి ఇవ్వాలని లైన్ భూ బాధిత రైతులు డిమాండ్ చేశారు. బుధవారం డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కొందరు రైతులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. బీదర్ నుంచి మహేశ్వరం పవర్ స్టేషన్ వరకు బీదర్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారు, హైటెన్షన్ లైన్‌ను కడ్తాల్ మండల కేంద్రంలోని సుమారు 67 సర్వే నంబర్ల మీదుగా లైన్ తీస్తున్నారని పేర్కొన్నారు. ఈ మార్గంలో వెంచర్లు, వాణిజ్య సముదాయాలు, వ్యవసాయ భూములు ఉన్నాయని, హైటెన్షన్ లైన్ తీతతో భూ విలువ భారీగా తగ్గిందని వాపోయారు.

నష్టపోతున్న రైతులు

మండల కేంద్రానికి సమీపంలో ఫోర్త్‌సిటీ, ఫ్యూచర్ సిటీల నిర్మాణం జరుగుతుండంతో భూముల విలువలు 200 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని రైతులు చెప్పారు. ప్రస్తుతం ఎకరా కోటిన్నర నుంచి రూ.5 కోట్ల వరకు బహిరంగ మార్కెట్‌లో పలికే అవకాశం ఉందన్నారు. లైన్ తీతతో చిన్నసన్న కారు రైతులు ఇబ్బంది పడుతున్నారని, కుటుంబ అవసరాల కోసం కొంత భూమిని విక్రయిద్దామనుకున్నా.. కొనేవారు ముందుకు రావడం లేదని విచారం వ్యక్తం చేశారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారు ఇచ్చే నష్ట పరిహారం చాల తక్కువగా ఉందని, మార్కెట్‌కు అనుగుణంగా పరిహారం ఇప్పించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే.. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

రాజ్యాంగాన్ని బలహీన పరిచే కుట్ర

- మత విద్వేషాలను రెచ్చగొడుతున్న కేంద్రం
- రాజ్యాంగ పరిరక్షణకు కలిసిరావాలి
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


ఆమనగల్లు: రాంనుంతలలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు: భారత రాజ్యాంగాన్ని బలహీన పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆరోపించారు. బాపూజీ, అంబేడ్కర్ ఆశయాలను ప్రజలకు వివరిస్తూ, దానిని పరిరక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆమనగల్లు మండలం రాంనుంతల, పెద్దతండా, చిన్నతండాలలో బుధవారం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ఎమ్మెల్యేతో పాటు ఆమనగల్లు మార్కెట్ చైర్ పర్సన్ యాటగీత, పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్‌లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. గడపగడపకూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి ఆరోపించారు. రాజ్యాంగ విలువలను కాలరాసేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాటనర్సింహ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజి వైస్ చైర్మన్ కేశవులు, నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మానయ్య, విజయ్, ఆనంద్‌నాయక్, శ్రీరాములు, పంతునాయక్, శ్రీశైలం, ఖాదర్, ఫరీద్, నాజర్, మహేశ్, పంతునాయక్, వినోద్, రవి పాల్గొన్నారు.

నృసింహ ఆలయ అభివృద్ధికి సహకారం

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి


ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం సమీపంలోని స్వయంభు శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయ అభివృద్ధికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాండు రంగారెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మురళీకృష్ణ, ఆలయ అర్చకుడు అరుణ్‌శర్మల సమక్షంలో స్వామివారి కల్యాణ ఆహ్వాన పత్రికను బుధవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణ వేడుకల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్‌గౌడ్, ముత్యాల రాజశేఖర్‌రావు, ఆకుల ఆనంద్, కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం

కడ్తాల్: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు, మెరుగైన వైద్య సాయం కోసం.. సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే సహకారంతో 33 మందికి ప్రభుత్వం నుంచి రూ.14.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు, ఎల్ఓసీలు మంజూరయ్యారు. ఈ మేరకు బుధవారం మండల పరిధి మైసిగండి గ్రామం ఎంఆర్‌జీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెక్కులు, ఎల్ఓసీలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ యాటగీత, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రాములుగౌడ్, చందోజీ, నాయకులు శేఖర్‌గౌడ్, లక్పతి నాయక్, బాలరాజు, నరేశ్‌నాయక్, హీరాసింగ్, జవహర్, కిషన్, రామకృష్ణ, తులసీరాం, ఇమ్రాన్, సుమన్, నరేందర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాల అభివృద్ధి


సుభాన్‌పూర్‌లో జై సంవిధాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

మహేశ్వరం: బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య అన్నారు. బుధవారం మండల పరిధి సుభాన్‌పూర్, దిలావార్‌గూడ, అయ్యవారిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ ఆశయాలు, రాజ్యాంగం పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానపరుస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణకు కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అవుల యాదయ్య, రైతుబంధు కమిటీ మండల మాజీ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, ఎస్టీసెల్ మండల మాజీ అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్, కోళ్లపడకల్ ఎంపీటీసీ మాజీ సభ్యుడు హరికిషన్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదయ్య, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్, పాండు నాయక్, మంత్రి బాలరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లూరు రాజు, ప్రవీణ్, లాజర్, వెంకటయ్య, హన్మంత్‌రెడ్డి, పాండు ముదిరాజ్, పాపయ్య, శేఖర్, జంగయ్య పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మంచాల: ఆరోగ్య సమస్యలతో రేషన్ డీలర్ నల్లనాగుల కరుణాకర్‌రెడ్డి(68) మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి బుధవారం నోముల గ్రామంలో ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు రవి, చింతకింది వీరేష్, గంట విజయ్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

మంచాల: వేసవి నేపథ్యంలో బాటసారుల దాహార్తి తీర్చడానికి మండల పరిధిలోని ఆరుట్ల గ్రామం ఎస్సీ కాలనీ బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు చేయగా.. బుధవారం ఎంపీటీసీ మాజీ సభ్యుడు కావలి శ్రీనివాస్, మాదిగ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్ ప్రారంభించారు. అనంతరం సొంత నిధులతో కేంద్రాన్ని ఏర్పాటు చేసిన గణేశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు శంకరయ్య, బుచ్చయ్య, గోపాల్, నర్సింహ, వినోద్‌కుమార్, ప్రభాకర్, బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు, సిబ్బంది

మహేశ్వరం: అగ్ని ప్రమాదాలు జరగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి నాగార్జున సూచించారు. బుధవారం మండల పరిధి మహేశ్వరం, రాంకీ విల్లాస్‌లో జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తామని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు చేపడుదాం, దేశ సంపదను కాపాడుదాం అనే నినాదంతో వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం


ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పహాడీషరీఫ్: పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. పాతికేళ్ల అనంతరం కలుసుకున్న బాల్యమిత్రులు.. ఒకే వేదికగా సందడి చేశారు. ఆప్యాయంగా పలకరించున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ కేరింతలు కొట్టారు. మామిడిపల్లి జెడ్పీహెచ్ఎస్ 1999–2000 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు.. బుధవారం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శిరీష, నాగమణిలను ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. పూర్వ విద్యార్థులు గొండ్యాల రాజశేఖర్, చిన్న శేఖర్, రామరాజు ఉన్నారు.